# సహజ కోరికల సంతుష్టి

## Satisfaction for Innate Needs

వాక్యభాగము: యాకోబు 4:1-6.

**ఎ. యాకోబు 1-3 అధ్యాయముల పునర్విమర్శ:**

**దేవుని జ్ఞానం ద్వారా క్రైస్తవ జీవితం**

1. మహిమ స్వరూపియగు ప్రభువైన యేసు క్రీస్తునందలి విశ్వాసమందు సంపన్నులు
2. దేవుని ప్రేమించి ఆయన రాజ్యమును స్వతంత్రించు కొనుటకు ఎదురు చూడుము.
3. యేసుక్రీస్తుకు సంబంధించినవాడవై యుండుము.
4. రాజసంబంధమైన చట్టం యొక్క సూత్రాల ప్రకారం జీవించుట; అయి తే, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రే మించుము.
5. మన శీలాభివృద్ధికి సంబంధించిన నియమాల ద్వారా తీర్పు పొందబోవు దేవుని పిల్లలవలె మనం మాట్లాడుతాము, ప్రవర్తిస్తాము.
6. మనము రక్షించు విశ్వాసమును కలిగి యుంటాము.
7. జీవిత పరిస్థితులకు తగినట్లు మనం మాట్లాడినప్పుడు మన విశ్వాసం చైత న్యం అవుతుంది.
8. శ్రమల ద్వారా మన విశ్వాసం సంపూ ర్ణం చేయబడుతుంది; కాబట్టి, మన గుర్తింపు, మరియు మన విశ్వాసము పర్యాయ పదములు అవుతాయి. మన గుర్తింపు మన క్రియలనుప్రోత్స హిస్తుంది.
9. మన సంపూర్ణ విశ్వాసమును బట్టి మనం దేవుని ద్వారా నీతిమంతులముగా లెక్కింపబడతాము.
10. ధర్మశాస్త్ర సూత్రముల ప్రకారము మనలను అభివృద్ధిపరచుకొనుట ద్వారా సంపూర్ణత సాధించటం మన గురి. దేవుని కుమారుడు అను మన సాధ్యతను చేరుటకు ఈ ధర్మశాస్త్రం మనకు స్వాతంత్ర్యమును ఇస్తుంది.
11. “మనమెవరమో” మన “నాలుకలు” సమాచారమును ఇస్తాయి. మనం ఎలా మాట్లాడుతామో అలా నడుస్తాము.
12. దేవుడు, దేవుని వాక్యమునకు సంబంధించి మనం నమ్రతగల ఆత్మను నిర్వహిస్తాము.
13. వాస్తవమును గూర్చి మనం జ్ఞానము మరియు వివేకము కలిగి ఉంటాము
14. మనలో మనం సమాధానం కలిగి ఉంటాము, కాబట్టి, మనం సమా ధానకర్తలం. ఫలితం, మన ప్రవర్తన లో దేవుని నీతిని తెలియపరుస్తాము.

**లోక జ్ఞానం ద్వారా క్రైస్తవ జీవితం**

2:1-11 సంఘ సభ్యుల మధ్య వారు వివ క్షతను చూపిస్తారు.

ఎ. దురాలోచనలతో వారు ఇతరు లకు తీర్పు తీరుస్తారు.

బి. ధనికులకు పక్షపాతం చూపి, పేదలను అవమానపరుస్తారు.

2:12. వారు దయ చూపించరు దేవుని ద్వారా తీర్పు జరిగినప్పుడు వారు ఎలాంటి కనికరం పొందరు.

2:13-26. వారు మూర్ఖులైన ప్రజలు దయ్యాలు దేవుని నమ్మిన విధముగానే వారు దేవుని యందు విశ్వాసముంచుతారు.

3:1-12.వారు ఇతరులను వారి మృదువైన సంభాషణతో ఆధీనములో ఉంచు కొనప్రయత్నిస్తారు అయినప్పటికి, వారెవరో,వారేమి చెబుతున్నారో అను దాని మధ్య పరస్పర విరుద్ధత ఉంటుంది. వారి సొంత “ఆత్మ”ను చెరచుటకు ఇది వృద్ధియవుతుంది.

3:13-18.వారు వారి స్వార్థపూరిత కోరిక లను గూర్చి అతిశయిస్తారు. మరి యు మంచి చేస్తున్న వారి పట్ల చెడు పద్ధతిలో అసూయ పడతారు. వారు రాజ సంబంధమైన ధర్మశాస్త్రము నుండి బయటకు వెళ్లి పోయారు; కాబట్టి, వారి జీవితాలు కలతతో ఉంటాయి మరియు వారి ప్రవర్తన చెడుగా ఉంటుంది.

**బి. మాట ధ్యానము:**

1. 1. వ. వచనము. lusts, దురాశలు (KJV), desires (NIV) మరియు pleasures (RV). గ్రీకు మాట "hedone" దాని అర్థం, పాప కోరికలను సంతోషపెట్టుట. లూకా 8:14లో KJV, NIV రెండింటిలో గ్రీకు మాట "pleasures" అని తర్జుమా చేయబడినది.
2. 2. వ. వచనము. దురాశ lust (KJV) or "want something" (NIV), గ్రీకు "epithamia," నామవాచకం. ఇది తరచుగా దురాశని తర్జుమా చేయబడినది. ఇది ఏ రకమైనదైనా బలమైన కోరికను తెలియజేస్తుంది, కాని సాధారణముగా చెడు కోరికను తెలియజేస్తుంది. (రోమా 13:14; గలతీ. 5:6, 24 చూడు) లూకా 22:15; ఫిలిప్పీ. 1:23 మరియు 1 థెస్స. 2:17లో అది మంచి అర్థములో వాడబడినది. పైన చెప్పిన రెండు గ్రీకు మాటలు తీతు. 3:3లో కనుగొనబడతాయి.
3. 3. వ. వచనము. pleasures (NIV), lusts (KJV) దురాశలు గ్రీకు మాట మరలా "hedone"
4. 3. వ. వచనము. wrong motives (NIV), or amiss (KJV), దురుద్దేశములు. గ్రీకు "kakos" దాని అర్థం చెడు. (యాకోబు 3:8 మరియు 6. వ. పాఠములో మాట ధ్యానము చూడండి).
5. 5. వ. వచనము envies intensely (NIV), or lusteth to envy (KJV) మత్సరపడు నంతగా. ఇది రెండు గ్రీకు మాటల నుండి తర్జుమా చేయబడినది.
   - ఎ. మొదటి మాట, "phthonos," అర్థం, ఇతరులు అభివృద్ధి చెందు తున్నప్పుడు నిరుత్సాహపడుట. ఇంగ్లీషులో రెండు గ్రంథాలలో ఇది "envy" అని తర్జుమా చేయబడినది.
   - బి. రెండవ మాట, "epipotheo," అర్థం "బహుగా అపేక్షించు," "epithu- meo" క్రియాపదం. ఇది గలతీ. 5:17లో కనుగొనబడుతుంది.

**సి. బైబిలు వ్యాఖ్యాన సూత్రాలు:**

యాకోబు పత్రిక చివరి రెండు అధ్యాయాల ధ్యానమునకు మనము వస్తూఉండగా, గ్రంథాన్ని మనం ఈ ప్రశ్నలు అడుగుతూ ఉండాలి. గ్రహీతలకు సమస్యలేమైనా ఉంటే అవేమిటి? (చారిత్రక విశ్లేషణ). సంఘ సభ్యులు వారి సమస్యను అర్థం చేసికొనుటకు సహాయం చేయుటకు గ్రంథకర్త వారికి ఏమి చెబుతున్నాడు? (సాహిత్య విశ్లేషణ). సమాచారాన్ని అతడెలా నిర్మిస్తున్నాడు? ఇది అతని శైలి లేక "ఆలోచనా సరళి"ని కలిగి ఉంటుంది.

యాకోబు "త్వరితమైన ఉద్రేకము" (rapid fire) లో అలంకారిక ప్రశ్నలతో నాలుగవ అధ్యాయాన్ని ప్రారంభించాడు. వ్యక్తిగతముగా అంతర్గత సమాధానం మరియు సంఘములో ఒకరితో ఒకరికి ఉన్న సహవాసంలోని సమాధానం రెండింటిని గూర్చిన జీవనియమాలు వారికి తెలుసని ఇది సూచిస్తుంది. యాకోబు ఈ పత్రిక వ్రాసిన సమయములో, వారు వారికి తెలిసిన సూత్రాల ప్రకారంకాక వారి ఉద్రేకములపై ఆధారపడి సంఘముగా పనిచేస్తూ ఉండి ఉండవచ్చును. కాబట్టి, వారు న్యాయ సమ్మతముగా ఆలోచించుటకు, వారి పాపములను ఒప్పుకొని యాకోబు యొక్క దైవిక జావాబులను అంగీకరించుటకు వారి మనస్సులను బిగుతైన చట్రములో పెట్టుటకు యాకోబు ప్రయత్నిస్తున్నాడు. విద్యార్థులముగా మనము అతనితో పాటు ఈ విషయంలోనికి ప్రవేశించాలి!

వారి సమస్యలకు గ్రంథకర్త యొక్క దైవిక జవాబులను మనం వినాలి. ఆయన దేనికి చికిత్సను నిర్ణయిస్తున్నాడో ఆ సమస్యను మనం అర్థం చేసికొనవలసిన అవసరం ఉంది. యాకోబు పత్రిక చదువుటలో ఇది నిజమైన ఘనత అని మనం గుర్తించాలి. మన సొంత జీవితాలలో కొన్ని సమయాలలో అతని చికిత్సా విధానాలను మనం అన్వయించుకొనవలసిన అవసరం ఉంది. యాకోబు తెలిపే రోగ లక్షణాలను మనం వింటుండగా అతని ఔషధ నిర్ణయాన్ని ఆ క్రైస్తవులకు ఇచ్చినట్లయితే, వారితో మనము న్నట్లు ఆలోచించుకొనవచ్చును. యాకోబు "మనలనే కొడు తున్నాడని" మనం నిజంగా కనుగొనినట్లయితే, మన బైబిలు ధ్యానము గొప్ప బహుమానం అవు తుంది. అయితే మనమింకా సమస్య "బయట ఎక్కడో" ఉందనుకొంటాము, ఈ విషయములో యాకోబు చికిత్సా సమావేశంలో మనలను మనం జాబితాలో చేర్చుకొనవలసిన అవసరం ఉంది. పత్రికలు ఉద్రేకములు కాబట్టి, గ్రంథకర్త యొక్క అనుభూతులలో మరియు ఉద్దేశాలలో మనం "పట్టుబడాలి" (caught up); ముఖ్యముగా, అతడు అలంకారిక ప్రశ్నలు ఉపయోగించిన విధానములో పట్టుబడాలి.

**డి. పాఠము యొక్క ఉపోద్ఘాతము:**

యేసు మానవ జాతికి దేవుని రాజ్యమును గూర్చి బోధించాడు. 'కొండమీద ప్రసంగము" అని తరచుగా సూచించబడిన దానిలో, దేవుడు తన నూతన నిబంధనలో క్రైస్తవులకు ఇవ్వజూపిన అనేక జీవ నియమములను యేసు బోధించినాడు. దేవుడు మనలో సృజించిన అవసరతలు ఎలా తృప్తి పరచబడతాయో ఈ నియమాలు వివరిస్తాయి. "కొండమీద ప్రసంగము" అని పేరు పెట్టబడిన నా పుస్తకములో మూడవ భాగము, అయిదవ పాఠమును దయచేసి చూడండి. చార్టును చూడండి. ఈ పుస్తకము నా వెబ్‌సైట్‌లో చదువవచ్చును. http:/www.kingdomofchirst.info

ఈ పాఠము యొక్కగురి, సంఘము క్రీస్తు శరీరముగా పనిచేస్తున్నప్పుడు అది ప్రతి సభ్యునిలో దేవుడు సృజించిన అవసరతలను తృప్తి పరచుటకు సేవ చేస్తుందని చూపించుట. రెండవ గురి, సహజకోరికలు × దురాశలను గుర్తించుట. యాకోబు పత్రిక యొక్క గ్రహీతలు ప్రజలందరి ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చినవని అర్థం చేసికొన్నారు; కాబట్టి మనము ఆయన పోలికలో రూపొందిచబడ్డాము. వారిలో దేవుడు రూపించిన అవసరతలను గురించి కూడ వారు అర్థం చేసి కొన్నారు. మనకు ఊహ తెలిసిన దగ్గర నుండి ఈ అవసరతలను తృప్తిపరచుకొనుటకే చూస్తున్నాము (మత్తయి 6:25-34). మనం పుట్టిన దినం నుండే మన నేర్చుకొను అభ్యాసములు ప్రారంభ మవుతాయి. మనం ఆహారం తినాలని, “దుప్పట్లో క్షేమంగా” ఉండాలని మనకెవరూ బోధించరు. మన తలిదండ్రులు మన అవసరతలను ఎరుగక పోయినట్లయితే, వాళ్ళ భాష మనం నేర్చుకొనక ముందు, మనకు ప్రత్యేకమైన అవసరంఉందని వారికి ఏదో ఒకరకముగా తెలుపుతాము. మనం తొందరగా నేర్చుకొంటాము, అనేకమైన వత్తిడి కలిగిన శబ్దాలు మనం చేసినట్లయితే, ఎవరో ఒకరు తొందరగా మన సహజ అవసరతలు తృప్తిపరచుటకు వచ్చేస్తారు. దేవుడు మనలో సృజించిన మన అవసరతలు తృప్తిపరచుకొను దేవుని ప్రణాళికను గూర్చి మొదటి శతాబ్దపు సంఘాలు ఎరిగి యుండటం వలన, ఈ పాఠములో ఈ వాక్య భాగమును సరిగా చదువుటకు వారికేమి తెలుసో అది మనం తెలిసికొనవలెను.

**ఇ. పాఠము:**

ఈ పత్రికలోని మొదటి మూడు అధ్యాయాలలో యాకోబు దేవుని విడుదల సూత్రాలను లేక జీవనియమాలను మరియు క్రైస్తవుల ఆత్మీయ ఎదుగుదలకు అతని అభ్యాసాలను వివరించాడు. కొందరు సంఘ సభ్యులు వారి సహజ కోరికలు కొన్ని తృప్తి పరచబడక పోవటం కనుగొన్నట్లు కనిపిస్తుంది. వారి మధ్య పోరాటములో వారు బోనులో చిక్కుకొన్నారు. వారి అంతర్గత భంగపాటు కోపాన్ని పుట్టిస్తుంది. వారు తృప్తి పొందుటకు అనుసరిస్తున్న పద్ధతిని సంఘ సభ్యులు సహకరించక పోయినప్పుడు, వారి కోపం మండిపోతుంది. వారి కోపము సంఘ సహవాసములో సమాధానాన్ని కలతపరుస్తుంది. (యాకోబు 4:1-3 చూడు).

దేవుడు వారిలో సృజించిన అవసరతలను తృప్తిపరచుకొనుటకు వారు కూడ మనవలె వారి “జీవితానుభవముల” నుండి ప్రయత్నిస్తున్నారు. కొందరు వారి అను భవాలకు సత్యాన్ని అన్వయించటం లేదు. గ్రహీతలు సహాయం కొరకు దేవుని అడిగి యుండవచ్చును కాని, ఆయన జ్ఞానము కొరకు అడుగు అలవాటును కొందరు అవలం భించనట్టు కనిపిస్తుంది. ప్రాథమికముగా వారు కోరుకొన్న దానిలో తప్పేమి ఉండి ఉండకపోవచ్చును. ఆరోగ్యకరమైన కోరికలు అలాగే పాప సంబంధమైన కోరికలు ఉంటాయి. కొన్ని సార్లు వారు కోరుకొన్న విషయాల కొరకు దేవుని అడుగుతారు కాని వారి ఉద్దేశాలు తప్పుగా ఉంటాయి. ఒకవేళ, వారు, అనేకులవలె, వారి సహజ కోరికలు మరియు వారి దురాశలకు మధ్య తేడాను గురించి గందరగోళపడి ఉంటారు. దురాశ తరచుగా సహజకోరికలను వెంబడించుటలో దానకదే అభివృద్ధి చెందుతుంది. తినటం సరైనదే, అధికముగా తినటం తిండి బోతుతనం అవుతుంది.

దేవుడు మానవులలో సృజించిన అవసరతలు తృప్తి పరచబడాలి, కాని అవి విజయవంతం అవుటకు దేవుని “స్వాతంత్ర్యము నిచ్చు నియమములో” మనం విశ్వాసం కలిగి ఉండాలి (యాకోబు 2:12). కొన్ని అవసరతలు తృప్తిపరచుకొనుటకు ఇతరుల సహాయం అవసరమవుతుంది, కాబట్టి, క్రైస్తవులు సంఘంలోని తమ సహోదరీ, సహోదరుల వైపు తిరుగవచ్చును.

దురాశ తృప్తిపరచబడనేరదు. దానిని మనమెంత ఎక్కువగా తృప్తిపరచాలని చూస్తామో, అది అంత ఎక్కువగా అడుగుతుంది. చివరికి అది మనలోనే పెద్ద “రణరంగ మవుతుంది.” యాకోబు అతని పత్రికలో సంబోధించిన కొందరు సంఘ సభ్యులలో అది సంభవించింది. వారి అంతర్గత పోరాటాలు బహిరంగ పోరాటాలుగా మారాయి. వారి సాధనాలు మరియు సాంఘిక అవసరతలు తృప్తిపరచబడుటకు వారికి సంఘ సహాయం అవసరమయినది. వారు “పరిశుద్ధాత్మతో నడిపింపబడుటకు” బదులు దురాశలతో నడిపించబడినట్లు కనిపిస్తుంది (రోమా 8:5-9). మన సహజ ఆరోగ్యకర అవసతరలు తృప్తిపరచబడుటకు దైవ సూత్రాలను మనం నేర్చుకొనక పోయినట్లయితే, పరిశుద్ధాత్ముడు క్రైస్తవులను పరిశుద్ధపరచుటలో నడిపించలేడు.

క్రిందివ్వబడినవి, వారి, మరియు మన సహజ అవసరతలు తృప్తి పరచబడుట కొరకు, దేవుని ప్రణాళికను గూర్చి గ్రహీతలకు ఏమి తెలుసో, అది మనం తెలిసి కొనుటకు యాకోబు పత్రికలోని సూత్రములు పునః పరిశీలన. క్రీస్తు శరీరముగా పని చేయుచున్న సంఘము, ప్రతి సభ్యుని సహజ అవసరతలు తృప్తిపరచబడు కార్య క్రమములో గొప్ప భాగము ఎలా కలిగి ఉందో దయచేసి గమనించండి.

1. మన అవసరతలకు సంతృప్తిని పొందుటకు మనము ఒక క్రమమును వెంబడించు చుండగా మన జ్ఞానము కొరకు రెండు ఆధారాలు లభ్యమవుతాయి. ఒక ఆధారం మనకు సమాధాన మును ఇచ్చి, మనలను సమాధానకర్తలనుగా చేస్తుంది (3:18). రెండవది మనకు సంక్షోభాన్ని తీసికొనివచ్చి, మనలను పోట్లాడే వారిగా, ఒకవేళ హంతకులనుగా కూడ చేస్తుంది.

   ఎ. పై నుండి వచ్చు జ్ఞానము (1:5; 3:17).

      1). మన సహజ అవసరతల కొరకు, తృప్తిని లేక తృప్తి పొందుదుమన్న ఆశను కనుగొననంతవరకు మనం మనలో సమాధానమును ఎప్పటికి కలిగియుండము (3:18).

2). మన దురాశను మనం గుర్తించాలి. జీవనియయమునకు బయట సంతోషాన్ని వెదకుకొను మన పోకడను నిద్రలేపు అవకాశాలను చేసికొనుట మనం మానాలి (1:21; 1:13,15).

3). సిలువయందలి కృపలలో (5:20) మరియు రాజసంబంధమైన జీవనియమము (2:8), రెండింటిలో సత్యాన్ని విని మన విశ్వాసమును అభివృద్ధి చేసికొనవలసిన అవసరం ఉంది (చూడు 1 కొరింథీ. 1:20-2:9).

బి. లోకము యొక్క జ్ఞానము:

1). వారు వాక్యాన్ని విని దాని ప్రకారం చేయరు కాబట్టి, వారు నిష్ప్రయోజనమైన మతాన్ని అవలంభిస్తారు (1:22, 26).

2). స్వార్థపూరిత కోరికలను పోషించుకొనుట కొరకు వారు లోక సంబంధ మైన తరగతి అంతరముల పద్ధతి నుపయోగిస్తారు (2:1-4; 3:14).

3). "నాకు నేను చేసికొనగలను" అను వైఖరిని అవలంభిస్తారు (4:13-16).

4). చివరిగా, భౌతిక సంపద ద్వారా భద్రతను వెదకుకొంటారు (5:1-6).

2. క్రీస్తు శరీరముగా పరిచేస్తున్న సంఘము, ప్రతి సభ్యుడు మన సహజ అవసరతలను తృప్తిపరచుకొనుట కనుగొనునట్లు సహాయం చేయుటకు, శిరస్సైన క్రీస్తుతో కలిసి పనిచేస్తుంది. అపొస్తలుడైన పౌలు, "ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమములను పూర్తిగా నెరవేర్చుడి" (గలతీ. 6:2) అన్నాడు.

ఎ. ఆహారము, వస్త్రములు మరియు నివాసము:

1). తాత్కాలిక సహాయము (2:15-17).

ఎ. "ఎవడైనను పనిచేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదు" 2 థెస్స. 3:10.

బి. సాధ్యమైతే, ఎవరిమీద ఆధారపడవద్దు (1 థెస్స. 4:11, 12).

సి. ఆదిమ సంఘం సహాయ కార్యక్రమాలు చేసింది (అపొ. కార్య. 4:35; 1 కొరింథీ. 16:2).

2). శాశ్వతమైన సహాయము (1:27; 1 తిమోతి 5:3-10)

బి. సాంఘిక అవసరతలు: "మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మరియు ఒకని కొరకు ఒకడు ప్రార్థించుడి" 5:16

1). ఆట స్థలములో సాంఘికముగా అందరూ ఒక్కటే-అంతరం ఉండదు (1:9-11; 2:1-11).

2). "సహోదరులారా, ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి" (4:11, 12).

సి. భద్రత: "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడా యన మిమ్మును హెచ్చించును" (4:10).

1). ప్రస్తుతం: వ్యాధివచ్చిన సమయంలో మరియు వర్షంపడని సమయంలో (5:13-18).

2). నిత్యత్వంలో: "సహోదరులారా, ప్రభువు రాకడ వరకు ఓపిక కలిగి యుండుడి" 5:7; దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనుడి (2:5).

డి. సాధన:

1). "ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు" 1:18.

2). "విశ్వాస పరీక్షను"బట్టి ఆత్మీయ అభివృద్ధి (1:2-4).

3). మన జీవకిరీటం కొరకు పరలోకములో ధనము సమకూర్చుకొనుట (1:12).

4). దేవుని నీతిని నెరవేర్చుట (1:20; 3:18).

5). సంఘములో నాయకులు

ఎ. పెద్దలు (5:14).

బి. బోధకులు (3:1).

6). బోధకులు తప్పిపోయిన గొఱ్ఱెలను పునరుద్ధరించుట కొరకు పంపబడ తారు (5:19, 20).

3. ఘనత (glory) కొరకైన మానవ సహజ అవసరత:

ఎ. దేవుడు తన స్వరూపమందు మనుష్యులందరిని యేసుక్రీస్తు ద్వారా సృష్టిం చాడు (3:9; కొలొస్స. 1:15, 16).

బి. క్రైస్తవుల విశ్వాసం యొక్క ముఖ్య విషయం, మహిమ స్వరూపియగుమన ప్రభువగు యేసుక్రీస్తునందున్నది (యాకోబు 2:1).

సి. దేవుడు మానవులను సృజింపకమునుపు, క్రైస్తవులు ఆయన కుమారులు కుమార్తెలుగా మహిమ గల పాత్రలు కలిగియుండాలని నిర్ణయించాడు (2 కొరింథీ. 6:18), 1 కొరింథీ. 2:7; ఎఫెసీ. 1:4, 5; రోమా 8:28-30.

డి. మహిమ కొర్రకైన మన అవసరతను మన బహుమానమైన “జీవకిరీటం,” మన స్వాస్థ్యమైన “దేవుని రాజ్యము” తృప్తిపరుస్తాయి (1:12; 2:5).

ఇ. ప్రస్తుతం మహిమగల దేవుని కుమారుని పాత్ర ఉచిత బహుమానం, ఎందుకంటె, యేసు మన నూతన జన్మ కొరకు, మరియు మన కొనసాగు తున్న విశ్వాసముద్వారా నీతిమంతులుగా తీర్చబడుటకొరకు కూడ మూల్యా న్ని చెల్లించాడు (యాకోబు 1:18; 2:23; రోమా 6:22).

ఎఫ్. “లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యము” అని యాకోబు చెప్పాడు (1:21), “భయముతోను వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి” (ఫిలిప్పీ. 2:12) అని పౌలు చెప్పాడు.

జి. మహిమ రెండు మానవ అవసరతలను కలిగి ఉంది. అవి సాధన మరియు మనం సాధించిన లక్ష్యములో ఇతరుల సంబంధం ద్వారా అంగీకరింప బడుట.

1). దేవుని “విశ్వాస పరీక్ష” ను అంగీకరించిన క్రైస్తవుల యొక్క గురి “సంపూర్ణ మానవుడు” అగుట (3:2). మనము మహిమ, ఘనత మరియు అక్షయతను వెదకుచున్నాము (రోమా 2:7). క్రైస్తవులు సాధించువారు.

2). విశ్వాసులైన క్రైస్తవులు నిత్యజీవమును స్వతంత్రించుకొనుట లేక జీవకిరీటం పొందుట, తీర్పు దినమున బహుమానముగా ఇవ్వబడతాయి. దేవుడు మన న్యాయాధిపతి (4:12; 5:9). ఆయన మనలను తన నిత్యకుమారులుగా అంగీకరించి, మనం ఏమి సాధించాలను కొంటున్నామో దానిని ఇస్తాడు: అవి “మహిమ, ఘనత మరియు సమాధానము” (రోమా 2:10). మనం నిత్య జీవమును స్వతంత్రించు కొనినప్పుడు దీనినే పొందుతాము (మరల రోమా 2:7, 10 చదవండి).

**ఎఫ్. చర్చించుటకు ప్రశ్నలు, ఆలోచనలు:**

1. ‘ఎ’ లోని పునర్విమర్శ చార్టులో రెండు శీర్షికల క్రింద నిర్ణయించిన వాక్య భాగములోని ముఖ్య విషయములను విడదీయుటకు దయచేసి ప్రయత్నిం చుము. యాకోబు సమర్పించిన సూచనలో సంఘ దృక్పథం దేవుని జ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లుందా లేక మానవ జ్ఞానమునా?

2. 3:17, 18; 4:1-3లో వివరించబడిన వాటి మధ్య “జీవిత దృశ్యం” (life scene) లోని మార్పును వర్గీకరించండి.

3. 4:1-3లో, ప్రతి మానవునిలో దేవుడు సృజించిన ప్రాథమికమైన మరియు ఉన్నతమైన అవసరతల మధ్య సంబంధం మేమిటి?

4. 4:1-3లో పరిస్థితిని చెప్పుకొనుటకు ఇన్‌పుట్‌ను ఇచ్చుటకు దేవుడెలా సిద్ధపడ్డాడు?

5. వారు దురుద్దేశముతో అడిగారని యాకోబు చెప్పాడు. వారి మనవులు చేయుటకు సరైన పద్ధతి ఏదని నీవనుకొంటున్నావు?

6. 4:1-3లోని సమస్య ఏమిటి?

7. నరహత్య, పోరాటం, యుద్ధం చేయటం భౌతిక పోరాటాన్ని వివరిస్తుంది. 4:1-3లో తెలిపిన సంక్షోభమునకు యాకోబు దీనినెలా కలిపాడు?

8. వ్యభిచారిణులుగా ముద్ర వేయబడిన క్రైస్తవులు 4:1-3లోని పరిస్థితికి ఎలా చెంది ఉంటారు? ఈ పత్రికలో తరువాత వచ్చే లేఖనాలకు నా జవాబు ఎలా సంధించ బడుతుంది?

9. మన వాక్య భాగము మూడవ అధ్యాయం మరియు నాలుగవ అధ్యాయపు సమతూకమును కలిపి విశాల దృక్పథములో తీసికొన్న తరువాత, వారిని సరైన క్రమములో పెట్టుటకు ఈ క్రైస్తవులు చేయవలసిన ఒక మార్పు ఏమిటి?

10. ఒక వ్యక్తి వ్యక్తిగత పద్ధతిలో అతని/ఆమె జీవిత పరిస్తితులలో దేవుని ఎప్పటికి అడుగక పోయినట్లయితే, దేవుడు అతనిని/ఆమెను తన స్నేహితుడుగా అంగీకరిస్తాడని నీవనుకొంటు న్నావా?

11. ఐదవ వచనం గురించి బైబిలు విద్యార్థుల ద్వారా చాలా చెప్పబడినది. ప్రశ్న ఏమిటంటే, “యాకోబు మాట్లాడేటప్పుడు అతను పరిశుద్ధాత్మను సూచించాడా లేక మానవ ఆత్మనా?” నీకు దొరికినన్ని వేరు వేరు తర్జుమాలను చదవి, యాకోబు తను వాడిన “ఆత్మ”ను గూర్చి గ్రహీతలు ఎలా అర్థం చేసికోవాలనుకొన్నాడో తెలుపుము.

12. ఆరవ వచనములో “ఎక్కువ కృప” అని యాకోబు చెప్పిన దేమిటి? ముందటి వచనం ద్వారా మన మొక ముగింపునకు రావలసిన అవసరం ఉందా?